క్లుప్తంగా

సెలవు దినంగా ప్రకటించాలి



చౌడాపూర్‌లో సంఘం బాధ్యులను సన్మానిస్తున్న నాయకులు

కుల్కచర్ల: సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడు తిమ్యానాయక్ అన్నారు. గురువారం చౌడాపూర్ మండల కేంద్రంలో టిజియుఎస్ మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తమ సంఘం నిర్విరామంగా కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శశిధర్, రాందాస్ నాయక్, సురేశ్, గోపాల్, హరిప్రసాద్, సంతోశ్, ధారసింగ్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అశోక్

పరిగి: పారిశుద్ధ్య కార్మికులు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి తను ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వీరేశం



వీరేశంను అభినందిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అగ్గనూరు గ్రామానికి చెందిన వీరేశం ముదిరాజ్ ఎన్నికయ్యారు. పీసీసీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎన్నికలో వీరేశంకు ఎక్కువ ఓట్లు పోల్‌అవ్వడంతో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వీరేశం పేరును ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

ఆర్థిక సహాయం

దుద్యాల్: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి పేర్కొన్నారు. హకీంపేట్ గ్రామానికి చెందిన కావలి అనంతమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం తెలుసుకుని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆయన రూ.10వేలు సాయం అందించాడు.

జర్నలిస్టు కుటుంబానికి సాయం

బొంరాస్‌పేట: అకాల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు ఉప్పరి వెంకటయ్య కుటుంబానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి ద్వారా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. వెంకటయ్య జర్నలిస్టుగా చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, మండల సీనియర్ నాయకుడు రాంరెడ్డి, కిష్టప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

కొందుర్గు: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీఓ లక్ష్మిఅనురాధ సూచించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యాంగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ, ప్రత్యేక పరికరాల పంపిణీ, ఫిజియోథెరఫీ వైద్యం వంటి ఎన్నో సదుపాయాలను కల్పించిందన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి
- యాలాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



యాలాల: గిరిజాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలానికి మంజూరైన రూ.2.75 ఈజీఎస్ నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పేర్కంపల్లి, ఎన్కెపల్లి, అగ్గనూరు, మల్‌రెడ్డిపల్లి, జుంటుపల్లి, పగిడిపల్లి, రేళ్లగడ్డతండా, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, గిరిజాపూర్, చెన్నారం, అక్కంపల్లి, లక్ష్మీనారాయణపూర్, జక్కేపల్లి, ముకుందాపూర్, హాజీపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి, గృహలక్ష్మీ పథకాలతో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. వీటితో పాటు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

యాలాల మండలంపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో యాలాల మండలం చెరగని ముద్ర వేసిందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. తన గెలుపులో యాలాల మండలం నుంచి ఆశించిన దానికంటే ఎక్కువగా మెజార్టీ సాధించిందన్నారు. యాలాల మండలానికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎక్కువ ఇళ్లు వచ్చేలా చూస్తానని ప్రకటించారు. ఈ విషయంలో లబ్దిదారులు, పేదలు ఆందోళన చెందొద్దని, దళారులను నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు వీరేశం ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజు, వెంకటయ్య, కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్‌బాబా, మాజీ సర్పంచ్‌లు హన్మంతు, ఓంగోనిబాయి శ్రీనివాస్, భీమప్ప, మధుసూదన్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అమృతప్ప, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు భీమప్ప నాయకులు గిరిజాపూర్ లక్ష్మప్ప, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం..

మండల పరిధిలోని అగ్గనూరు ప్రధాన రోడ్డు సమస్యను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా వదిలేసిన బీటీరోడ్డును ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సొంత ఖర్చులతో పూర్తి చేయించారు. ఈ విషయమై గురువారం గ్రామానికి రానున్న సందర్భంగా మాజీ సర్పంచ్ భీమప్ప, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు వీరేశం ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం జిల్లా అధ్యక్షుడు పినమోని శ్రీధర్, మాజీ సర్పంచ్ అనంతయ్య గ్రామస్తులు అడ్వకేట్ శ్రీనివాస్, వెంకటయ్య, నరేందర్, శేఖర్, రాములు, పాండు, జోగు వెంకట్, నాగిరెడ్డి, సుమంత్, శ్రీనివాస్, యూసుఫ్, మక్త రాములు, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

చెరువుముందలి తండాలో..

కుల్కచర్ల: కుల్కచర్ల మండలం చెరువుముందలి తండా(ఎ) గ్రామ పంచాయతీలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా బీటీరోడ్ల నిర్మాణపనులకు నిధులు మంజూరు చేసి ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, శ్రీనునాయక్, చందర్, అనిల్, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న షీటీం

పరిగి: ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన అవసరమని షీటీం ఇన్‌చార్జ్ నర్సింహులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గడిసింగాపూర్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో, ఎక్కడైన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిర్మూలించేందుకు షీటీం ఎల్లప్పుడు పనిచేస్తుందన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు సంభవించిన వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబంలోని తల్లిదండ్రులకు, ఇతరులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఫోన్లో ఎలాంటి బ్యాంకుకు సంబంధించి కాల్స్ వస్తే స్పందించొద్దని సూచించాలన్నారు. అంతే కాకా బాల్య వివాహాలు చేయడం నేరమని, ఎక్కడైన బాల్య వివాహాలు నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో బిహార్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న గట్యానాయక్

పరిగి: బాంసెఫ్ మూలనివాసి సంఘం 41వ భారత్ ముక్తి మోర్చా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని బీపీఎం జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో చలో బిహార్ బోధ్‌గయా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 22వరకు బిహార్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభకు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దేశంలో మూలనివాసి బహుజలనుపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించనున్నామన్నారు. ఐదు రోజులు నిర్వహించనున్న సభలో బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గట్యానాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవింద్‌నాయక్, హరినాయక్, రవీందర్, బాబ్య తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం

ఎంపీడీఓ ఉషశ్రీ



ఆలేడ్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఉషశ్రీ

దుద్యాల్: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంపీడీఓ ఉషశ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆలేడ్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీఓ ఉషశ్రీ మధ్యాహ్న భోజనాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్ రాథోడ్, పాఠశాల హెచ్ఎం గౌతమిలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

హస్నాబాద్, ఆలేడ్ గ్రామాల ప్రత్యేక అధికారి ఎంపీడీఓ ఉషశ్రీ ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండేల చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం ఆలేడ్‌లో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్ రాథోడ్, నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

అల్లు అర్జున్ ఫ్యాన్స్ సందడి

పుష్ప గెటప్‌లో అభిమాని

అంతగిరి: అల్లు అర్జున్ పుష్ప–2 రిలీజ్ సందర్భంగా గురువారం ఫ్యాన్స్ హల్‌చల్ చేశారు. ఉదయం 9గంటలకు పెద్ద ఎత్తున పట్టణంలోని సినిమాక్స్ థియేటర్ ఎదురుగా అభిమానులు ఒకదగ్గరికి చేరుకుని సందడి చేసి హిరో వేషధారణలో ఓ అభిమాని చూపరులను ఆకట్టుకున్నాడు. దీంతో అక్కడున్నవారు పుష్ప గెటప్‌తో ఉన్న అభిమానిని చూసి కేరింతలు కొట్టారు.



సందడి చేస్తున్న ఫ్యాన్స్

నేడు ఉపాధిహామీ పథకం సమావేశం

పూడూరు: ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పాండు తెలిపారు. 2023–24లో గ్రామాల్లో నిర్వహించిన పనులకు సంబంధించి తనిఖీ బృందం పది రోజులుగా వివరాలు సేకరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పూడూరు మండల కేంద్రంలో సమావేశం ఉంటుందని తెలిపారు.

అక్రమ అరెస్టులు బాధాకరం

దౌల్తాబాద్: మాజీమంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి అక్రమ అరెస్టులు బాధాకరమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట్లమహిపాల్ పేర్కొన్నారు. వారిద్దరి అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాసమస్యలపై నిలదీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులతో గొంతునొక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కౌషిక్‌రెడ్డి, హరీశ్‌రావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

ధారూరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజీనామా

ధారూరు: ధారూరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్ తన పదవితో పాటు డైరెక్టర్ పదవికి గురువారం రాజీనామా చేశారు. రాజీనా మా లేఖను చైర్మన్ వై. సత్యనారాయణరెడ్డి, సీఈఓ నర్సింహులుకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంటనే సంఘం కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హాజరైన సీఈఓ, డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేశారు.

ఎరువులు అధికంగా వాడొద్దు



బొంరాస్‌పేట: మాట్లాడుతున్న ఏడీఏ శంకర్‌నాయక్



దుద్యాల్: మాట్లాడుతున్న ఏఈఓ భావన

- భూసార పరీక్షలు తప్పనిసరి
- ఏడీఏ శంకర్ నాయక్

బొంరాస్‌పేట: పంట దిగుబడిపై అత్యాశతో ఎరువులు అధికం వాడొద్దని కొడంగల్ ఏడీఏ శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అన్ని రైతు వేదికల పరిధిలో ప్రపంచ మృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బొంరాస్‌పేట, తుంకిమెట్ల, రేగడిమైలారంలో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఈవో భావన మాట్లాడారు. రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజా, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి: భూసార పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న జ్యోతి

అనంతగిరిలో..

అనంతగిరి: రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోవడంతో భూమికి సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి జ్యోతి అన్నారు. వికారాబాద్ మండలంలోని సిద్దులూర్ గ్రామంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కావ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాల నమోదు పూర్తి

- జిల్లాలోనే మొదటి స్థానం తాండూరు మండలం
- ఎంపీడీఓను అభినంధించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్



సర్వే నమోదు పూర్తయినట్లు వెల్లడిస్తున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు వంద శాతం పూర్తయ్యిందని ఎంపీడీఓ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాండూరు మండలంలో 33 గ్రామాల్లో 15,600 కుటుంబాలు ఉన్నాయని, దీంట్లో 400 వరకు ఇండ్లకు తాలాలు వేసి ఉన్నట్లు అధికారుల దృష్టికి తెచ్చారు. మిగిలిన మొత్తం కుటుంబాల సర్వే వివరాల నమోదు పూర్తి చేశారన్నారు. జిల్లాలోనే తాండూరు మండలం మొదటి స్థానంలో ఉండటంతో ఎంపీడీఓ విశ్వప్రసాద్‌తో పాటు సిబ్బందిని కలెక్టర్ అభినందించారన్నారు. వంద శాతం సర్వే వివరాల నమోదు చేసినందుకు ఎన్యుమరేటర్లను, సూపర్‌వైజర్లను, పంచాయతీ కార్యద ర్శులు, ఆపరేటర్లు, సిబ్బందికి ఎంపీడీఓ కృతజ్ఞత తెలిపారు.

విద్యార్థులతో మధ్యాహ్న భోజనం



బొంరాస్‌పేట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో భోజనం చేస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో చోటుచేసుకుంటున్న సంఘటనల కారణంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతోపాటు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోజనం చేశారు.

కొనుగోలులో ఇబ్బందులు కలిగించొద్దు



కొనుగోలు కేంద్రంలో తనిఖీలు చేస్తున్న డీసీవో శంకరలింగా చారి

డీసీవో శంకరలింగా చారి

దుద్యాల్: వరి కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని జిల్లా సహకార సంఘం డీసీవో శంకరలింగా చారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు అమ్మకానికి తెస్తున్న ధాన్యాన్ని పరిశీలించి తీసుకోవాలన్నారు. ఎండబెట్టి తెచ్చే ధాన్యానికి నిబంధనలకనుగుణంగా మద్దతు ధర కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా సెక్రటరీ రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మనోధైర్యాన్ని కోల్పోవద్దు

ఎంఈఓ అబ్దుల్‌రెహమాన్

నవాబుపేట: దివ్యాంగులు మనో ధైర్యాన్ని కోల్పోవద్దని ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్పీ మురళీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మల్లేషం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కవిత, ఎమ్మార్సీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో

మోమిన్‌పేట: దివ్యాంగులకు చేయూత నివ్వాలని ఎంఈఓ మల్లేశం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివ్యాంగులు చదువులో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రతిఒక్కరూ గౌరవించాలి

దోమ: దివ్యాంగులను ప్రతిఒక్కరూ గౌరవించాలని ఎంపీడీఓ మహేశ్ బాబు పేర్కొన్నారు. దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేశ్ బాబు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఎంఈఓ వెంకట్, ఎంపీఓ సోమలింగం, ఉపాధ్యాయులు గోపాల్, సాయికుమార్, గోవర్ధన్ పాల్గొన్నారు.

దుద్యాల్‌లో

దుద్యాల్: మండల విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయరామా రావ్ మాట్లాడారు. దివ్యాంగులనే ఆలోచనను మనస్సులో నుంచి తీసి వేసి విద్యాపరంగా అందరితో పోటీపడి చదవాలని సూచించారు. అనంతరం పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేట: విద్యార్థులతో ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ తదితరులు



దోమ: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు